TGTEL/25/A3750

... నిజమే ...

# నిజాయితీ

https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక

"నిజాయితీ" ఒక ముఖ్యమైన నైతిక లక్షణం ఇది విశ్వసనీయత, విధేయత మరియు సమగ్రతను పెంచుతుంది.



ఎడిటర్ : బొడ్డుపల్లి మల్లయ్య   సంపుటి 1   సంచిక 48   నెట్‌వర్క్ ఇంచార్జ్ & మేంటెనెన్స్ : గుండూర్ శ్యామ్ .   సోమవారం 05 జనవరి 2026   వెల 4:00

## నల్లమల సాగర్‌పై

## రేపు సుప్రీం కోర్టులో విచారణ



**హైదరాబాద్, జనవరి 4, (నిజాయితీ) :** నల్లమల సాగర్ పై సుప్రీంకోర్టులో రేపు విచారణ.. సీఎం రేవంత్ ప్లాన్ అదేనా.. !గోదావరిపై ఏపీ తలపెట్టిన పోలవరం నల్లమల సాగర్ ప్రాజెక్టును అడ్డుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం సీనియర్ న్యాయ నిపుణులతో చర్చలు జరిపింది. ఈ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ప్రభుత్వం వేసిన రిట్ పిటిషన్ సోమవారం (జనవరి 5) సుప్రీంకోర్టులో విచారణకు రానుంది.ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదివారం ముంబైలో సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వి తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ప్రభుత్వం తరఫున సమర్థమైన వాదనలు వినిపించాలని న్యాయ నిపుణులకు సూచించారు. అవసరమైన అన్ని ఆధారాలను సిద్ధంగా ఉంచుకోవాలని ఇరిగేషన్ అధికారులను అప్రమత్తం చేశారు.అనుమతులు లేకుండా పోలవరం నుంచి బనకచర్ల లేదా నల్లమలసాగర్ కు లింక్ చేసేందుకు ఏపీ ప్రభుత్వం చేపడుతున్న విస్తరణ పనులను నిలిపివేయాలని కోరుతూ ఇటీవలే తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసింది. తక్షణమే పోలవరం ప్రాజెక్టు అథారిటీ ఈ పనులు ఆపేలా సుప్రీంకోర్టు ఆదేశించాలని పలు అంశాలను ప్రస్తావించింది.మొదట్లో ఆమోదించిన మేరకు పోలవరం ప్రాజెక్టు పనుల స్వరూపం ఉండాలని, విస్తరణ పనులు చేపట్టడం చట్టబద్ధం కావని ఈ పిటిషన్ లో స్పష్టం చేసింది. తెలంగాణ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా నల్లమలసాగర్ ప్రాజెక్టు ప్రీ ఫిజిబులిటీ రిపోర్టులను కేంద్ర ప్రభుత్వం పరిశీలించటం సమంజసం కాదని అభ్యంతరం తెలిపింది. అందుకు సంబంధించి కేంద్ర జల సంఘం, కేంద్ర జల మంత్రిత్వ శాఖ, గోదావరి నీటి యాజమాన్య బోర్డులకు స్పష్టమైన ఆదేశాలివ్వాలని కోరింది.కేంద్ర జల సంఘం మార్గదర్శకాలకు విరుద్ధంగా ఏపీ ప్రభుత్వం డీపీఆర్ తయారీకి సిద్ధపడుతోందని, వెంటనే ఈ చర్యలను ఆపాలని కోరింది. ఏపీ తలపెడుతున్న ఈ విస్తరణ ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులు ఇవ్వకుండా, కేంద్రం నుంచి ఎలాంటి ఆర్థిక సాయం అందించకుండా తగిన ఆదేశాలు ఇవ్వాలని పిటిషన్ లో ప్రస్తావించింది.

## ఊరికి వెళ్లే ముందు చెప్పి వెళ్లండి

## వీసీ సజ్జనార్



**హైదరాబాద్, జనవరి 04 (నిజాయితీ) :** ఊరికి వెళ్లే ముందు చెప్పి వెళ్లండి అని హైదరాబాద్ పోలీస్ కమీషనర్ వీసీ సజ్జనార్ అన్నారు.ఇంకొద్ది రోజుల్లో తెలుగు లోగిళ్లల్లో సంక్రాంతి పండగ సందడి నెలకొనబోతోంది. దీనికోసం రెండు తెలుగు రాష్ట్రాలు సిద్ధమౌతోన్నాయి. ఇంటి ముందు రంగవల్లులు, కోడిపందేలు, గంగిరెద్దుల ఆటలతో వారం రోజుల పాటు ఏపీ, తెలంగాణల్లో పండగ కోలాహలం ఏర్పడనుంది. తెలుగువారికి సంక్రాంతి పెద్ద పండుగ. కుటుంబ సభ్యుల మధ్య ఆనందోత్సాహాలతో ఈ పండగను జరుపుకోవడానికి స్వస్థలాలకు తరలి వెళ్లడం ఆనవాయితీ.హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాలు ఖాళీ అవుతాయి. హైదరాబాద్ నుండి అనేక కుటుంబాలు తమ స్వగ్రామాలకు వెళ్తుంటాయి. ఈ క్రమంలో వారి నివాసాలు చాలా రోజుల పాటు తాళం వేసే ఉంటాయి. ఈ పరిస్థితులు చోరీలకు అవకాశం కల్పిస్తాయని హైదరాబాద్ పోలీసులు భావిస్తోన్నారు. ఇలా ఖాళీగా వదిలి వెళ్లే నివాసాలపై నిఘా ఉంచడానికి వీలుగా, బయలుదేరి వెళ్లడానికి ముందే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా బీట్ ఆఫీసర్‌కు సమాచారం ఇవ్వాలని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారుప్రయాణాలకు వెళ్లేటప్పుడు ఇంట్లో నగదు, బంగారం లేదా ఇతర విలువైన వస్తువులను ఉంచవద్దని ఆయన గట్టిగా సూచించారు. వాటిని బ్యాంక్ లాకర్లలో లేదా ఇతర సురక్షిత ప్రదేశాలలో భద్రపరచుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సాధారణ, తేలికపాటి ముందు జాగ్రత్తలు దొంగతనాలను నివారించగలవని ఆయన చెప్పారు. ఎటువంటి ఆందోళన లేకుండా పండుగను ప్రశాంతంగా జరుపుకోవడానికి ఎంతగానో సహాయపడతాయని సజ్జనార్ పేర్కొన్నారు. ఆధునిక పోలీసు వ్యవస్థ నేరాలకు స్పందించడం మాత్రమే కాదని, వాటిని నివారించడం కూడా అని సజ్జనార్ అన్నారు. పండుగల సీజన్‌లో ఇళ్ల భద్రతకు, శాంతిభద్రతల పరిరక్షణకు హైదరాబాద్ పోలీసులు కట్టుబడి ఉన్నారని ఆయన పునరుద్ఘాటించారు. చోరీలను నివారించడానికి, ఇళ్లపై నిఘా ఉంచడానికి ప్రజల సహకారం కూడా అత్యంత అవసరమని చెప్పారు. అత్యవసర పరిస్థితుల్లో 100కి డయల్ చేయాలని సూచించారు.

## ఇక నుంచి వీరికీ ఉచిత విద్యుత్ అమలు

**హైదరాబాద్, జనవరి 04 (నిజాయితీ) :**

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అధికారంలోకి వచ్చిన తరువాత సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వం మరో తీపి కబురు ప్రకటించింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం గృహజ్యోతి పథకం అమలు చేస్తోంది. కాగా, ఈ పథకం ఇప్పుడు మరింత మందికి విస్తరించేందుకు నిర్ణయించింది. ఈ మేరకు తాజాగా స్పష్టత ఇచ్చింది. అర్హత కలిగిన వారికి దరఖాస్తుకు అవకాశం కల్పించింది. విధి విధానాలను వెల్లడించింది.తెలంగాణ ప్రభుత్వం మరో కీలక అప్డేట్ ఇచ్చింది. అధికారంలోకి వచ్చిన తరువాత అమల్లోకి తెచ్చిన గృహజ్యోతి పథకాన్ని అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ అమలు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అసెంబ్లీ వేదికగా స్పష్టత ఇచ్చారు. ఈ పథకం కింద ప్రభుత్వం 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను పేదలకు అందిస్తోంది. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా లక్షల మంది ఈ పథకం ద్వారా లబ్ది పొందుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా గృహజ్యోతి పథకం క్రింద 52.82 లక్షల మంది లబ్ది పొందుతుండగా.. ఇప్పటివరకు రూ.3,593 కోట్లు వీరి విద్యుత్ బిల్లుల కోసం ప్రభుత్వం ఖర్చు చేసినట్లు వెల్లడించారు. 200 యూనిట్ల వరకు కరెంట్ వినియోగించేవారికి మాత్రమే ఈ పథకం అమలు చేస్తున్న ప్రభుత్వం.. అంతకుమించి వాడితే మాత్రం ఈ పథకానికి అర్హులు కాదని స్పష్టం చేసింది.కాగా, ప్రభుత్వం ప్రతీ బీపీఎల్ కుటుంబానికి ఈ పథకం అమలు చేస్తుందని వెల్లడించారు. ఇందు కోసం రేషన్ కార్డు తప్పనిసరి. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసింది. దీంతో పాటు ఇందిరమ్మ ఇళ్లను కూడా మంజూరు చేసింది. కొత్తగా రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇళ్లు పొందివారు ఉచిత విద్యుత్ పథకానికి దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం సూచించింది. అందులో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులు 200 యూనిట్లలోపు కరెంట్ వాడితే గృహజ్యోతి పథకం వర్తిస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అసెంబ్లీ వేదికగా క్లారిటీ ఇచ్చారు. 200 యూనిట్లకు మంచి 10 నుంచి 15 యూనిట్ల ఎక్కువగా వాడితే మొత్తం యూనిట్లకు బిల్లులు వసూలు చేస్తున్నారని, వీరిని గృహజ్యోతి స్కీమ్ నుంచి తొలగిస్తున్నారని పలువురు ఎమ్మెల్యేలు భట్టి దృష్టికి తీసుకెళ్లారు. వారికి కూడా పథకం వర్తింపచేయాలని కోరారు. కొత్తగా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులు గృహజ్యోతి పథకానికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## హరీష్ పై కవిత సంచలన కామెంట్స్,

## బీఆర్ఎస్ ను నడిపిస్తోంది ఎవరు..!!

**హైదరాబాద్, జనవరి 04 (నిజాయితీ) :** హరీష్ పై కవిత సంచలన కామెంట్స్, బీఆర్ఎస్ ను నడిపిస్తోంది ఎవరు..!!తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత మరోసారి హరీష్ రావుపై హాట్ కామెంట్స్ చేశారు. అసెంబ్లీ జరిగిన తీరుపైనా.. హరీష్ రావుపైనా కీలక ప్రశ్నలు సంధించారు. బీఆర్ఎస్ ను ఎవరు నడిపిస్తున్నారని నిలదీసారు. బీఆర్ఎస్ సభను బహిష్కరించటం వెనుక కారణం ఏంటో చెప్పాలని డిమాండ్ చేసారు. బీఆర్ఎస్ పార్టీలో హరీష్ రావు ఒక గుంపును తయారు చేస్తున్నారని కవిత వ్యాఖ్యానించారు. కీలక అంశం పైన చర్చ జరుగుతుంటే ప్రతిపక్షం సభలో ఉండాల్సిన అవసరం లేదా అంటూ ప్రశ్నించారు.వ్యక్తిగతంగా హరీష్ ని ఒక్క మాట అన్నందుకు సభ ని బాయ్కాట్ చేస్తారా అంటూ కవిత ప్రశ్నించారు. ఆ అంశం పై వాకౌట్ చేస్తే తరవాత సభకు రావొచ్చు కదా.. మిగతా బిల్లుల పై చర్చ జరుగుతుంటే ప్రతిపక్షం ఉండొద్దా అని కవిత నిలదీసారు. సభ నుండి వాకౌట్ చేయాలనే నిర్ణయం హరీష్ రావు దేనా అంటూ కవిత బీఆర్ఎస్ ను ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీలో హరీష్ ఒక గుంపు తయారు చేస్తున్నారని ఆరోపించారు. బాయ్ కాట్ నిర్ణయం అధిష్టానందే అయితే అది శ్రేయస్కరం కాదని చెప్పారు. బయట సభలు పెట్టేకంటే చట్ట సభల్లో మాట్లాడే అవకాశం వదులుకోవడం కరెక్ట్ కాదని సూచించారు. ఒక్క మాట అన్నందుకు సభ బాయ్ కాట్ చేస్తారా అని వ్యాఖ్యానించారు. కృష్ణా పంపకాలల్లో హక్కులు తగ్గించి హరీష్ సంతకం ఎందుకు పెట్టాడో చెప్పి పీపీటీ చేయాలని డిమాండ్ చేసారు. హరీష్ ధన దాహం కోసమే జూరాల నుండి శ్రీశైలానికి మార్పు చేశారని ఆరోపించారు. హరీష్ నిర్ణయాలతో సాగి నీటి ప్రాజెక్టులకు తీవ్ర నష్టం జరిగిందిని కవిత వ్యాఖ్యానించారు.

## సంక్రాంతి ప్రయాణికులకు శుభవార్త,

## టోల్‌గేట్ల వద్ద నో బ్రేక్

**హైదరాబాద్, జనవరి 04 (నిజాయితీ) :**

సంక్రాంతి ప్రయాణికులకు శుభవార్త, టోల్‌గేట్ల వద్ద నో బ్రేక్ – బిగ్ డెసిషన్..!!సంక్రాంతి ప్రయాణీకులకు బిగ్ అప్డేట్. ప్రతీ ఏటా సంక్రాంతి సమయంలో రెండు రాష్ట్రాల మధ్య పెద్ద సంఖ్యలో ప్రయాణాలు జరుగుతాయి. టోల్ గేట్ల వద్ద వేల సంఖ్యలో రాకపోకలు చోటు చేసుకుంటాయి. దీంతో.. టోల్ గేట్ల వద్ద రద్దీ ఏర్పడి.. గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తోంది. దీంతో, ఈ సారి ముందుగానే అధికారులు అలర్ట్ అయ్యారు. కీలక నిర్ణయం తీసుకున్నారు. ఫాస్టాగ్ యూజర్లు ఈ సారి టోల్ గేట్ల వద్ద బ్రేకులు వేయకుండానే.. దూసుకెళ్లే విధంగా అవకాశం కల్పించారు.సంక్రాంతి సమయంలో హైదరాబాద్ – విజయవాడ మధ్య వేల సంఖ్యలో రాకపోకలు సాగిస్తాయి. ప్రతీ ఏటా టోల్ గేట్ల వద్ద భారీ వాహనాల రద్దీ.. నిరీక్షణ ప్రయాణీకుల సహనానికి పరీక్షగా మారుతోంది. దీంతో.. ఈ సారి అధికార యంత్రాంగం ముందస్తుగానే అప్రమత్తం అయింది. కీలక నిర్ణయాలను అమల్లోకి తెచ్చింది. టోల్‌గేట్ల వద్ద వాహనాల రద్దీని తగ్గించేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. అందులో భాగంగా బూస్టర్ లైన్ల విధానం అమలు చేయాలని డిసైడ్ అయింది. ఔటర్ రింగ్ రోడ్డుపై ఉన్న టోల్‌ప్లాజాల వద్ద ట్రాఫిక్ రద్దీ భారీగా ఏర్పడనుంది. దీనిని నివారించేందుకు టోల్‌ప్లాజాల వద్ద బూస్టర్ లైన్లను ప్రవేశపెట్టాలని నిర్ణయించారు. ఇందు కోసం శంషాబాద్, బొంగలూరు, పెద్ద అంబర్‌పేట టోల్‌ప్లాజాల వద్ద వీటిని ఏర్పాటు చేయాలని డిసైడ్ అయ్యారు.ఈ బూస్టర్ బారియర్ల వద్ద ఫాస్టాగ్ వాహనాలు ఇక టోల్‌ప్లాజాల వద్ద ఆగాల్సిన అవసరం లేకుండానే నేరుగా వెళ్లిపోయేందుకు వెసులుబాటు కలుగుతుంది. ఇందుకోసం టోల్‌గేట్ల వద్ద రెండు ప్రత్యేక లైన్లు ఏర్పాటు చేయనున్నారు. వీటి ద్వారా వాహనాలు ఆగకుండా త్వరగా వెళ్లవచ్చు. ప్రస్తుతం ఇక్కడ 12 నుంచి 15 టోల్ బూత్‌లు ఉండగా.. వాహనాల రద్దీ ఎక్కువగా ఉన్న సమయంలో సరిపోవడం లేదు. దీంతో ఈ బూస్టర్ బారియర్స్‌ను పైలట్ ప్రాజెక్ట్ కింద అమలు చేయాలని అధికారులు భావిస్తున్నారు. అదే విధంగా.. సంక్రాంతి సమయంలో వాహనదారుల దగ్గర టోల్ ఫీజు వసూలు చేయకుండా ఉచితంగా అనుమతించాలని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి లేఖ రాశారు. ఇక మంత్రి నారా లోకేష్ కూడా టోల్ ఫీజు మినహాయింపు ఇవ్వాలని కేంద్రానికి రిక్వెస్ట్ చేశారు. జనవరి 9 నుంచి 18 వరకు టోల్ ఫీజు వసూలు చేయకుండా ఉచితంగా అనుమతించాలని కోరారు. దీంతో కేంద్రం కూడా టోల్ ఫీజు మినహాయింపు ఇచ్చే అవకాశం కనిపిస్తోంది.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు బిగ్ న్యూస్.

**హైదరాబాద్, జనవరి 4(నిజాయితీ) :** ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు బిగ్ న్యూస్. ఇళ్ల మంజూరు ప్రక్రియ పైన ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ఇప్పటికే పలువురు లబ్దిదారులకు కొత్త ఇళ్ల మంజూరు కోసం వేచి చూస్తున్నారు. బిల్లుల చెల్లింపు విషయంలోనూ కొన్ని ప్రాంతాల్లో ఫిర్యాదులు వస్తున్నాయి. ఈ క్రమంలో ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు..బిల్లుల చెల్లింపు .. పంపిణీ పైన మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అసెంబ్లీ వేదికగా కీలక ప్రకటన చేసారు. లబ్దిదారులకు హామీ ఇచ్చారు.ఇందిరమ్మ ఇళ్ల పైన ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. ఇళ్ల మంజూరు కోసం వేచి చూస్తున్న వారికి గుడ్ న్యూస్ చెప్పింది. ఇప్పటికే రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో లబ్దిదారులు కొత్త ఇళ్ల కోసం వేచి చూస్తున్నారు. కాగా, చాలా మందికి ఇప్పటికీ ఇళ్లు మంజూరు కాలేదు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయం కోసం వారంతా వేచి చూస్తున్నారు. దశల వారీగా ప్రభుత్వం వీటిని మంజూరు చేస్తోంది. గ్రామీణ ప్రాంతంలోని లబ్దిదారులకు ప్రాధాన్యత ఇస్తూ.. ముందుగా గ్రామాల్లో ఇళ్లను మంజూరుకు నిర్ణయించింది. అలా చేసిన వాటిల్లో చాలా మంది గృహ ప్రవేశాలు పూర్తి చేసారు. అదే విధంగా పలు ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణాలు సాగుతున్నాయి. ప్రభుత్వం లబ్దిదారులకు విడతల వారీగా నిధులు మంజూరు చేస్తోంది. లబ్దిదారుల ఖాతాల్లో ఆ మొత్తాన్ని జమ చేస్తోంది. దీంతో.. పెండింగ్ లో ఉన్న లబ్దిదారులకు ఇళ్ల మంజూరు పైన మంత్రి పొంగులేటి స్పష్టత ఇచ్చారు.ఇందిరమ్మ ఇళ్ల మంజూరు నిరంతర ప్రక్రియగా ప్రభుత్వం కొనసాగిస్తుందని గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ఇప్పటికే ఒక విడత ఇళ్ల మంజూరు పూర్తవ్వగా..



మరో మూడు విడతలు కొనసాగిస్తామని వెల్లడించారు. ప్రతీ ఏడాది ఏప్రిల్‌లో కొత్త ఇళ్ల మంజూరు జాబితా ప్రకటిస్తామని చెప్పారు. అదే విధంగా తొలి విడతలో 4.50 లక్షల ఇళ్లను మంజూరు చేయగా.. 52 లక్షల ఇళ్లకు గృహప్రవేశాలు పూర్తయ్యాయని వివరించారు. ఇంకా 3 లక్షల ఇళ్లు వివిధ దశల్లో ఉన్నాయని, వచ్చే వర్షాకాలంలోపు తొలి విడత ఇళ్ల నిర్మాణం పూర్తవుతుందని తెలి పారు. తొలి దశలో గ్రామాల్లోని ప్రజలకు ఇళ్లను మంజూరు చేశామని, రెండో దశలో పట్టణాల్లోని ప్రజలకు కూడా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఇక, గ్రామాల్లో స్థలాలను గుర్తించి వాటిని నిరుపేదలకు ఇస్తామని, 400 నుంచి 600 చదరపు అడుగుల విస్తీర్ణ పరిమితికి మంచి ఇళ్లు నిర్మించుకున్నవారికి మినహాయింపులు ఇస్తామని పొంగులేటి స్పష్టం చేసారు.

TGTEL/25/A3750 ... నిజమే ...
నిజాయితి
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక



## రిజర్వాయర్ లో రొయ్య పిల్లలను విడుదల చేసిన సర్పంచ్




**గద్వాల, జనవరి 04 (నిజాయితి) :** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం నాగర్ దొడ్డి గ్రామంలో ఉన్నటువటి రిజర్వాయర్ లో ఆ గ్రామ సర్పంచ్ వెంకటేశ్వరమ్మ ఒక లక్ష 50 వేల రొయ్య పిల్లలను విడుదల చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ వెంకటేశ్వరమ్మ ఉప సర్పంచ్ జార్జ్ మరియు జిల్లా మత్స్యశాఖ అధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గద్వాలలో శ్రీ కృష్ణ కాలచక్ర మహా యాగం కార్యక్రమాలు....

**గద్వాల్ల, జనవరి 04 నిజాయితి :** జోగులాంబ గద్వాల జిల్లాలో నిర్వహిస్తున్న శ్రీ కృష్ణ కాలచక్ర మహా యాగం కార్యక్రమాలలో భాగంగా... ధరూర్ మండలం పార్చర్ల గ్రామ సర్పంచ్ వెంకటేశ్వరమ్మ సురేందర్ రెడ్డి దంపతులు ఆదివారం రోజు విశ్వశాంతి మహా యజ్ఞానికి తమ వంతు సహాయంగా స్వామి శ్రీ కృష్ణ తేజ స్వరూపనంద గారికి 1 లక్ష రూపాయలను ధర్మ కార్యానికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ధరూర్ మండలం పార్చర్ల గ్రామం సర్పంచ్ వెంకటేశ్వరమ్మ సురేందర్ రెడ్డి దంపతులకు మరియు వారి కుటుంబ సభ్యులకు కు స్వామి వారి ఆశీస్సులు కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నాము అని స్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాగుంట నవీన్ రెడ్డి, రైస్ మిల్లు గార్లపాడు సుదర్శన్ తదితరులు ఉన్నారు

## పేదింటి ఆడబిడ్డ ఎంబీబీఎస్ చదువుకు అండగా నిలుస్తున్న మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి



**నాగర్‌కర్నూల్, జనవరి 04 (నిజాయితి) :** వరుసగా ఎంబీబీఎస్ విద్యార్థిని ప్రవర్షకు తన ఎంజెఆర్ ట్రస్ట్ ద్వారా ఈరోజు రెండో సంవత్సరం ఫీజు 75 వేలు ఆర్థిక సహాయం అందజేసిన మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గంలో పెంట్లవెల్లి మండలం జెట్ ప్రోలు గ్రామానికి చెందిన సులిగురి ఉషమ్మ వెంకటయ్య దంపతుల కుమార్తె ప్రహర్షకు నారాయణపెట్ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు రావడంతో ఆర్థిక ఇబ్బందులు వల్ల తమ కుమార్తెను చదివించలేకపోతున్నాం అని గత ఏడాది సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడంతో మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి చూసి వెంటనే వారి వివరాలు తెలుసుకొని తన ఎంజెఆర్ చారిటబుల్ ట్రస్టు ద్వారా అ అమ్మాయి ఎంబీబీఎస్ చదివిస్తున్నాడు. వరుసగా ఆదివారం మళ్లీ రెండో సంవత్సరం ఫీజు 75 వేలు రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంబీబీఎస్ చదువు పూర్తి అయ్యే వరకు ఇంకా రెండు సంవత్సరాల ఫీజు తన ట్రస్ట్ ద్వారానే చెల్లిస్తా అని అమ్మాయికి భరోసా ఇచ్చారు. సోషల్ మీడియా ద్వారా తమ విన్నపాన్ని తెలుసుకొని తమ కుమార్తెను ఎంబీబీఎస్ చదివిస్తున్న మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని అమ్మాయి తల్లిదండ్రులు తెలిపారు.

## నీలహళ్లిలో అక్రమంగా మట్టి తరలింపు




**ధరూర్, జనవరి 04 (నిజాయితి) :** జోగుళాంబ గద్వాల జిల్లా, ధరూర్ మండలంలోని నీలహళ్లి గ్రామ రెవెన్యూ శివారులో గల ప్రభుత్వ భూమి నుంచి మట్టిని అక్రమంగా తరలిస్తున్నారు. గ్రామ శివారులో గల ప్రభుత్వ భూమిలో జేసీబీలను ఉపయోగించి ట్రాక్టర్ల సహాయంతో అక్రమార్కులు మట్టి ని తరలించి సొమ్ము చేసుకుంటున్నారని గ్రామస్తులు చెబుతున్నారు. అక్రమార్కులు నిర్భయంగా పట్టపగలే మట్టిని కొల్లగొట్టి విధ్వంసం సృష్టిస్తున్నా రెవెన్యూ అధికారులుగానీ, పోలీసు అధికారులుగానీ పట్టించుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి.

## జాతీయ స్థాయి ఖేలో ఇండియా పోటీలకు కోచ్‌గా శాలివాహన ముద్దుబిడ్డ మర్రిపల్లి సుమలత



**నందిపేట, జనవరి 04 (నిజాయితి) :** జాతీయ స్థాయి ఖేలో ఇండియా పోటీలకు శాలివాహన ముద్దుబిడ్డ మర్రిపల్లి సుమలత తెలంగాణ జట్టు కోచ్‌గా వ్యవహరించనుంది. సుమలత ప్రస్తుతం శ్రీ గీతా కాన్వెంట్ పాఠశాల నందిపేట్ లో పిఇటి గా విధులు నిర్వహిస్తుంది. ఈ క్రీడలు ఈనెల 5వ తేదీ నుండి 9వ తేదీ వరకు కేంద్ర పాలిత ప్రాంతం దయ్యు డామన్ లో జరుగుతాయని శ్రీ గీతా కాన్వెంట్ పాఠశాల కరస్పాండెంట్ శ్రీ కానూరి గంగా సాగర్ గారు తెలపడం జరిగింది. తెలంగాణ జట్టు బాలికల కోచ్ గా సుమలత ఎంపిక పట్ల తెలంగాణ వాలీబాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గజ్జల రమేష్ బాబు, విఎఫ్ఐ వైస్ ప్రెసిడెంట్ మరియు తెలంగాణ జనరల్ సెక్రెటరీ హనుమంత్ రెడ్డి, నిజామాబాద్ జిల్లా జనరల్ సెక్రెటరీ మల్లేష్ గౌడ్, నిజామాబాద్ క్రీడల అధికారి పవన్, శ్రీ గీతా కాన్వెంట్ హై స్కూల్ నందిపేట్ యాజమాన్యం మర్రిపల్లి సుమలతను అభినందించడం జరిగింది.

## కుర్వేటి శంకరయ్య దశదిన కర్మకు హాజరైన ఎమ్మెల్సీ



**గద్వాల, జనవరి 04 (నిజాయితి) :** ఇటీవల మరణించిన సంఘం శంకర్ (కుర్వేటి శంకరయ్య) దశదిన కర్మ కార్యక్రమానికి ఎమ్మెల్సీ గోరటి వెంకన్న హాజరై వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అంతకుముందు స్థానిక గ్రామ సర్పంచ్ కొమ్ము చంద్రశేఖర్ (ఎల్ఐసీ శేఖర్) సంఘం శంకర్ నిష్కల్మశమైన చిరునవ్వును, ఆప్యాయతో కూడిన పలకరింపును, ఆయన మృధు స్వభావాన్ని కొనియాడుతూ కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేస్తూ అండగా ఉంటామని చెప్పారు. ఆయన వెంట ఉప సర్పంచ్ వారణాసి శ్రీనువాసులు, వార్డు సభ్యులు కొమ్ము ఎల్లస్వామి, మాజీ సింగల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య, స్థానిక యువకులు వాటర్ శివ, వాటర్ లక్మణ్, భోగరాజు శ్రీనివాసులు, మాకం మోహన్, ఆర్టిస్ట్ బక్కయ్య, రాంబాబు, ఎండీ ఫరీద్ తదితరులు ఉన్నారు.

కుర్వేటి శంకర్ 80వ దశకంలో ఆప్కో ద్వారా నిర్వహించబడే సంఘం దుకాణంలో ఉద్యోగ రిత్యా రఘుపతిపేట నుంచి వచ్చి తెల్కపల్లికి వచ్చారు. అది మొదలు స్థానికులు గుండూర్ శ్యామ్, దెంది భరత్ కుమార్, కంచరి రామకృష్ణ, టైలర్ రామస్వామి తదితరులతో సాన్నిహిత్యంగా ఉంటూ స్వంత వస్త్ర దుఖాణాన్ని ఏర్పరచుకొని ఇక్కడే కుటుంబంతో స్థిరపడ్డాడు.



## అద్భుతంగా మహబూబ్‌నగర్ అభివృద్ధి

### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్‌నగర్ జనవరి 04 (నిజాయితి) :** అధికారుల సమన్వయంతోనే గ్రామపంచాయతీ ఎన్నికలు విజయవంతంగా నిర్వహించామని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలో మూడు దశల్లో నిర్వహించిన రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా, విజయవంతం అద్భుతంగా మహబూబ్‌నగర్ అభివృద్ధి : ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు మహబూబ్‌నగర్ నగరాన్ని అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధితో అద్భుత నగరంగా తీర్చి దిద్దుతామని గౌరవ మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు స్పష్టం చేశారు. ముడా నిధుల ద్వారా నగరంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, నగర ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, పారిశుద్ధ్యం, పచ్చదనం, మహిళా సాధికారతతో కూడిన అభివృద్ధి అందించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. నగర అభివృద్ధిలో భాగంగా అలీస్ మార్ట్ వెనుక ఏర్పాటు చేసిన చిల్డ్రన్ పార్క్ ద్వారా చిన్నారులకు వినోదంతో పాటు ఆరోగ్యకర వాతావరణం కల్పించామని తెలిపారు. పాత తోటలోని పోచమ్మ దేవాలయం సమీపంలో, అంబేద్కర్ కాలనీలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం వద్ద షెడ్లు ఏర్పాటు చేయడం ద్వారా భక్తులకు సౌకర్యాలు మెరుగుపడ్డాయని అన్నారు. తెలంగాణ చౌరస్తాలోని బాలికల వసతి గృహంలో ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేయడంతో విద్యార్థినులకు శుద్ధి త్రాగునీరు అందుబాటులోకి వచ్చిందని చెప్పారు. అలాగే వేంకటేశ్వర కాలనీలోని శ్రీ హయగ్రీవ స్వామి దేవాలయం సమీపంలో పార్క్ అభివృద్ధి చేయడంతో పాటు, హౌసింగ్ బోర్డులో మహిళల కోసం ప్రత్యేక ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయడం, పునర్నిర్మాణం చేసిన పార్క్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని వివరించారు. ఇవన్నీ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించిన అభివృద్ధి పనులేనని ఆయన తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు సమానంగా సంక్షేమం, అభివృద్ధి అందించడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ దృఢ సంకల్పమని స్పష్టం చేశారు.

## గెలిచిన ముదిరాజులకు సన్మానం



**నారాయణపేట, జనవరి 04 (నిజాయితి) :** నారాయణపేట కాన్స్టెన్సీ మరికల్ మండల్ గ్రామాల్లో ముదిరాజ్ సర్పంచులుగా ఉప సర్పంచ్ గా వార్డు మెంబర్ గా గెలిచిన ముదిరాజ్ బంధుమిత్రులని ఆదివారం ఘనంగా శాలువాలతో సత్కరించి వాళ్లకు వెన్నంటి ఎప్పుడు కుల సంఘం కుల బంధువులు ఎప్పటికీ సపోర్టుగా ఉంటారు అని ధైర్యం చెప్పడం జరిగింది ముఖ్యఅతిథిగా డిసిసి అధ్యక్షులు సంజీవ్, ముదిరాజ్ పెద్ద విజయ్ కుమార్ ముదిరాజ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు, నారాయణపేట మత్స్య సహకార సంఘం అధ్యక్షులు కాంత్ కుమార్, శరత్, నాగరాజ్ జిల్లా అధ్యక్షులు, జిల్లా ఇన్చార్జ్ పటేల్, శ్రీనివాసులు, ఈదప్ప బాపనపల్లి , శ్రీనివాసులు సర్పంచ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొనంగేరి హనుమంతు, యాదగిరి ఎడిటర్, ఆశన్న, గణేష్, నాగరాజు, ఉస్మానియా యూనివర్సిటీ ఆంజనేయులు, ముదిరాజ్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## పెన్షన్ పెంచకుండా వికలాంగులను మోసం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

### ఎన్‌పిఆర్‌డి జిల్లా ప్రధాన కార్యదర్శి పులిజాల బాలీశ్వర్



**నాగర్‌కర్నూల్, జనవరి 04 (నిజాయితి):** వికలాంగుల హక్కుల జాతీయ వేదిక నాగర్ కర్నూల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అందుల అక్షర ప్రదాత లూయిస్ బ్రేయిలి 217 వ జయంతి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించడం జరిగింది. ఎన్‌పిఆర్‌డి జిల్లా ప్రధాన కార్యదర్శి పులిజాల బాలీశ్వర్ మాట్లాడుతూ లూయిస్ బ్రేయిలి అంధుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కృషి చేశారాని తెలిపారు. బ్రేయిలి కనుగొన్న లిపి నేడు ప్రపంచంలో అంధులకు చదువుకునే అవకాశం ఏర్పడిందని అన్నారు. ప్రపంచం నేడు బ్రేయిలి దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని అన్నారు. దేశంలో 550 మిలియన్స్ మందికి కంటి చూపు సమస్య ఉందని ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనా వేసిందన్నారు. మహిళల్లో 67 శాతం మందికి దృష్టి లోపం ఉంటే 40 శాతం మందికి వైద్యం అందడం లేదుప్రతి సంవత్సరం 30,000 మంది దృష్టిలోపంతో బాధపడుతున్నారు.దేశంలో అందత్వాన్ని 1.4 శాతం నుండి 0.3 శాతనికి తగ్గించాలనే లక్ష్యంతో 1976 లో కేంద్ర ప్రభుత్వం అందత్వ నియంత్రణ కోసం నేషనల్ ప్రోగ్రామ్ ఫర్ కంట్రోల్ ఆఫ్ బ్లైండ్ నెస్ కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలిపారు.అందత్వ నివారణ ప్రాబల్యాన్ని 0.25 శాతనికి తగ్గించే లక్ష్యం తో 2017 నుండి అన్ని రకాల దృష్టి లోపాలు కలిగిన వారి సంక్షేమనికి పనిచేయడానికి నేషనల్ పోగ్రామ్ ఫర్ కంట్రోల్ అఫ్ బ్లైండ్ నెస్ మరియు విజువల్ ఇంపైర్మేంటో ప్రారంభం చేశారు.ప్రతి 10,000 మందికి ఒక్క కళ్లద్దాల షాప్ అవసరం ఉంటే ప్రస్తుతం 70,000 మందికి ఒక్క షాప్ మాత్రమే అందుబాటులో ఉంది.దేశంలో 18 ఏండ్ల లోపు వయస్సు ఉన్న పిల్లలలో 41 శాతం మందికి ఉద్యోగుల్లో 42 శాతం, డ్రైవర్స్ లో 42 శాతం,వృద్ధులలో 45 శాతంమందికి దృష్టిలో లోపాన్ని సరిచేయడానికి వైద్యం అవసరం ఉందని అన్నారు. ఆంధత్వానికి కారణమవుతున్న కంటిశుక్లం, వక్రీభవన లోపం,గ్లాకోమా వంటి వాటితో బాధపడుతున్న వారిని గుర్తించి వైద్యం చేయాలి.కంటి సంరక్షణ కోసం నాణ్యమైన వైద్య సేవలు అందించాలి. జిల్లా కేంద్రాల్లో నాణ్యత కలిగిన సమగ్ర నేత్ర సంరక్షణను అందించడానికి మానవ వనరులు మరియు మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలి.కంటి సంరక్షణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలను చైతన్యం చేయాలి. బ్రేయిలి లిపిని విస్తృతం చేసి, ప్రభుత్వ సమాచారం బ్రేయిలి లిపిలో అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన పెన్షన్ పెంపు హామీ అమలు చేయకుండా వికలాంగులను మోసం చేస్తుందని అన్నారు. అధికారంలోకి వచ్చి 25 నెలలు అవుతున్న ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అధికారంలో కొనసాగే హక్కు ఎక్కడిదాని అన్నారు. పెన్షన్ పెంచకుండా రాష్ట్రంలో చేయూత పెన్షన్స్ రద్దు చేస్తున్నారని అన్నారు. పెన్షన్ పెంచకుంటే ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని హేచ్చరించారు. ఈ ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మీసాల కురుమయ్య, రాజు, విష్ణు, ఎల్లయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీని కలిసిన నూతన సర్పంచ్‌లు



**హైదరాబాద్, జనవరి 04 (నిజాయితి) :** ఆదివారం తిప్పారెడ్డిపల్లి సర్పంచ్ నూకం శీను. మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు దొడ్డి విష్ణు అదే విధంగా.. కోనేటిపూర్ సర్పంచ్ పానుగంటి బాలయ్య మరియు కోట్ల జగపతిరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యుడు. మరియు కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ అయినటువంటి డాక్టర్ మల్లు రవిని హైదరాబాదులో తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి గ్రామ అభివృద్ధి కొరకు పనులు కల్పించాలని, గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవడానికి కొన్ని నిధులు ఇవ్వాలని మల్లు రవిని కోరడం జరిగింది.దీనికి వారు సానుకూలంగా స్పందించడం జరిగింది.